www.republichindustan.in
RNI REG.NO. TELTEL/2021/83468
# రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక




సంపుటి: 2 సంచిక: 89 | శనివారం 25 జూలై 2026 | ఆదిలాబాద్ | హైదరాబాద్ | ఎడిటర్ : రాఠోడ్ రాజు | పేజీలు : 4 | వెల: రూ.2.00



## గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28మంది బలి

**వారందరికి కెటిఆర్ 2 కోట్ల చొప్పున చెల్లించాలి**
**బర్త్ డే రోజయినా అబద్దాలు మాట్లడకుండా ఉండలేదుమీడియా సమావేశంలో మండిపడ్డ పిసిసి చీఫ్**

**హైదరాబాద్,జూలై24:** బీఆర్ఎస్ హయాంలో గ్లోబరీనా సంస్థ విద్యార్థుల చావుకు కారణమైందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ ఆరోపించారు. 28 మంది విద్యార్థుల ప్రాణాలు పోయేందుకు ఆ సంస్థ కారణం కాదా? అని ప్రశ్ని ంచారు. గాంధీ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీసం బర్త్డే రోజైనా కెటిఆర్ అబద్దాలు మాట్లాడకుండా ఉంటే మంచిదన్నారు. గ్లోబరీనా సంస్థ రిపోర్టును బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు బయట పెట్టలేదన్నారు. దీని వెనుక కేటీఆర్ హస్తం ఉ న్నట్లు అనుమానాలు ఉన్నాయి. నీట్ పేపర్ లీకైన నెలన్నరకు ఆయన నిద్రలేచారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శు భాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలని సూచించారు. నల్ల చొక్కాలు వేసు కున్నంత మాత్రాన ప్రజలు నమ్మ రన్నారు. కపట ప్రేమలు, నల్లచొక్కా డ్రామాలు నడవవని చెప్పుకొచ్చారు.

## విద్యార్థులందరికీ పంపిణీ చేయాలి



**హైదరాబాద్ 24:** రాష్ట్రంలో విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేసిన తర్వాత వాటి నాణ్యత, సైజు ఇతర అంశాలపై ప్రతి విద్యార్థి నుంచి వాట్సాప్ ద్వారా అభిప్రాయ సేకరణ ఫీడ్‌బ్యాక్ తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. విద్యార్థులు ఇచ్చే ఫీడ్‌బ్యాక్ ఆధారంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి పంపిణీ, వాటి రంగులు ఇతర అంశాలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యార్థులకు యూనిఫాంల అందజేతపై ముఖ్యమంత్రి ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు అందజేసే యూనిఫాంల నాణ్యత విషయంలో రాజీపడబోమని స్పష్టంగా చెప్పారు. ఆగస్టు 15 నాటికి పిల్లలందరికీ యూనిఫాం అందజేయాల్సినదేనని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో అలసత్వం వహిస్తే సహించనని హెచ్చరించారు. మహిళా సంఘాలు కుట్టు పని వేగవంతం చేసేలా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని సెర్ప్ సీఈవో దివ్య కి సూచించారు.



## ఆదర్శ్నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్ 24:** ఇందిరా పార్క్ ధర్నా చౌక్లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను అడ్డుకునేందుకు బయల్దేరిన యూత్ కాంగ్రెస్ నాయకులను ఆదర్శ్నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గత బీఆర్ఎస్ పాలనలో విద్యార్థుల మరణాలకు కారణమైన కేటీఆర్కు నిరసన తెలపడానికి ఎలా అనుమతిస్తారని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. దీంతో పోలీసులు వారిని అరెస్ట్ చేశారు.



## ప్రభుత్వ స్థలాలను త్వరగా గుర్తించండి

**పని ప్రదేశాలకు దగ్గరగా, జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

2

**హైదరాబాద్ 24:** హైదరాబాద్ క్యూర్ పరిధిలో . నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వివిధ శాఖలకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న స్థలాలను గుర్తించాలని అధికారులకు చెప్పారు. కోర్ అర్బన్ ఏరియా (క్యూర్) లో ఇందిరమ్మ ఇండ్లపై ముఖ్యమంత్రి, శుక్రవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, , పొన్నం ప్రభాకర్ తో పాటు వివిధ శాఖల ఉ న్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పలు నియోజకవర్గాల్లో ఇప్పటికే గుర్తించిన స్థలాల గురించి అధికారులు ముఖ్యమంత్రి కి వివరించారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించి గుర్తించిన నిరుపయోగ స్థలాలను తీసుకుని, ప్రత్యామ్నాయంగా సంబంధిత శాఖలకు వేరేచోట స్థలాన్ని కేటాయించాలని




## సిజెపి ఆందోళనలపై ఎలాంటి పిటిషన్లు లేవు

**వాటిని విచారించకుండా తిరస్కరించారని ఎలా రాస్తారు**
**మీడియా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన చీఫ్ జస్టిస్**

న్యూఢిల్లీ,జూలై24:'చలో పార్లమెంట్' నిరసనల సంద ర్భంగా



## సింగరేణి ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

**: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**కొత్త బొగ్గు బ్లాకుల సాధనకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలి భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, మణుగూరు ప్రకాశ్ ఖని ఓపెన్‌కాస్ట్ గనిని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి భద్రాద్రి పవర్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో డి.ఎ.వి. పాఠశాల ప్రారంభం రాష్ట్ర విద్యుత్ రంగానికి సింగరేణి వెన్నెముక... సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం**

**భద్రాద్రి కొత్తగూడెం జూలై,24:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించి విద్యుత్ ఉత్పత్తి కార్యకలాపాలను పరిశీలించిన అనంతరం, మణుగూరు ప్రకాశ్ ఖని (పీకే ఓసీ) ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనిని క్షేత్రస్థాయిలో సందర్శించి గని పనితీరు, బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, సంస్థ భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ అంకిత్, ఇల్లందు శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఎస్‌సీసీఎల్ ఛైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఐఏఎస్, టీఎస్‌జెన్‌కో ఛైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్, ఐఏఎస్, ఎస్‌సీసీఎల్ డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ ఒ వెల్ఫేర్) గౌతమ్ పొట్రూ తదితరులు పాల్గొన్నారు. ముందుగా భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ, బొగ్గు వినియోగం, యంత్రాల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, నిర్వహణ వ్యవస్థలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సెంట్రల్ కంట్రోల్ యూనిట్‌ను సందర్శించి విద్యుత్ ఉత్పత్తి, నియంత్రణ వ్యవస్థల



## కాక్రోచ్ ఆందోళనలకు బీఆర్ఎస్ సంఘీభావం...

> కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే ఇందిరాపార్క్ ధర్నాలో కెటిఆర్ డిమాండ్

**హైదరాబాద్, జూలై 24:** ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. యువత జవాబుదారీతనం కోరుతోందని.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ...

2వ పేజీలో...



## తెలంగాణ అభివృద్ధికి ప్రవాసులు సహకరించాలి

**కాలిఫోర్నియా పర్యటనలో మంత్రి సీతక్క పిలుపు**

**హైదరాబాద్,జూలై24:** పల్లెలు దేశానికి పట్టుకొమ్మలన్న బాపూజీ స్ఫూర్తితో ప్రవాసులు తెలంగాణ గ్రామీణాభివృద్ధికి సహకరించాలని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కోరారు. కాలిఫోర్నియా పర్యటనలో భాగంగా ఫ్రీమాంట్లో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని ప్రసంగించారు. సీఎం రేవంత్రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. సీఎం కృషికి చేయూతగా ప్రవాసులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు, ఉపకారవేతనాలు, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల కల్పనకు చొరవ చూపాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మహిళల భద్రతకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఢిల్లీలో సీజేపీ విద్యా ర్థులకు మద్దతుగా రాహుల్గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రయత్నానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి, ఓవర్సీస్ కాంగ్రెస్ ప్రతినిధులు సందీప్ వంగల, నెమలి మాధవ, శ్రీనివాస్ రామసహాయం, గూడూరు రవీందర్ రెడ్డి, గీతా చౌదరి తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఇల్లూ బడే కావాలి

**సీఎం చంద్రబాబు**

**పోలవరం గడ్డపై లక్షలాది మంది మధ్య 'మెగా పేరెంట్స్ 4.0 విద్య, సంక్షేమంలో ఏపీ నంబర్-1గా నిలుపుతాం: సీఎం, చంద్రబాబు. మంత్రి లోకేష్**

2వ పేజీలో...

**రంపచోడవరం 24:** విద్యయే అభివృద్ధికి సోపానమని, ప్రతి పిల్లవాడిని ఉన్నతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం నియోజకవర్గం రంపచోడవరంలో భారీ ఎత్తున నిర్వహించిన ×మెగా పేరెంట్స్ 4.0 కార్యక్రమానికి సీఎం చంద్రబాబు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు హాజరై తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. లక్షలాది మంది తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తరలివచ్చిన ఈ సభతో రంపచోడవరం పసుపుమయమైంది. తల్లిదండ్రులే నిజమైన హీరోలు: చంద్రబాబుసభలో సీఎం చంద్రబాబు ఉత్సాహంగా ప్రసంగించారు. "పిల్లల భవిష్యత్తుకు తల్లిదండ్రులే నిజమైన హీరోలు. ప్రభుత్వం బడులు కడుతుంది, ఉపాధ్యాయులను ఇస్తుంది. కానీ పిల్లలను పుస్తకాల దగ్గర కూర్చోబెట్టాల్సిన బాధ్యత మీదే. ప్రతి పేదింటి పిల్లవాడిని ఇంజనీర్, డాక్టర్, కలెక్టర్ ను చేయాలన్నదే మా కల" అని అన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత పుస్తకాలు, డిజిటల్ సదుపాయాలతో పాటు ఉన్నత చదువులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. "మెగా పేరెంట్స్" ద్వారా ప్రతి తల్లిదండ్రిని విద్యలో భాగస్వామిని చేస్తామని చెప్పారు. గవర్నమెంట్ స్కూళ్లను కార్పొరేట్ స్థాయికి. నారా లోకేష్మంత్రినారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగంలో విప్లవం తీసుకొస్తున్నామన్నారు.

# ప్రభుత్వ స్థలాలను త్వరగా గుర్తించండి

**మొదటిపేజీ తరువాయి...**

ఆదేశించారు. జనావాసాలకు దూరంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తే.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. పని ప్రదేశాలకు దగ్గరగా, జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేలా చూడాలని చెప్పారు. దీని వల్ల నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారని తెలిపారు. క్యూర్ ఏరియాలో పలు నియోజకవర్గాల్లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో ఫ్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ. 11 లక్షలు ఖర్చవుతుండగా, ప్రభుత్వం ఇందులో రూ. 5 లక్షల మేరకు సబ్సిడీని అందిస్తోంది. మిగిలిన రూ. 6 లక్షలు లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తోంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7, 680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం



చేస్తోంది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజ్గిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్పురా, అంబర్పేట్, కూకట్పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించనుంది. ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# సింగరేణి ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

**మొదటిపేజీ తరువాయి...**

పనితీరును పరిశీలించారు. ప్లాంట్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు చేపడుతున్న చర్యలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, నిర్వహణలో అనుసరిస్తున్న విధానాలపై అధికారులతో చర్చించారు. అనంతరం భద్రాద్రి పవర్ ప్లాంట్ టౌన్షిప్లో నూతనంగా ఏర్పాటు చేసిన డి.ఏ.వి. పాఠశాలను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే దిశగా చేపట్టిన చర్యలను అభినందించారు. తదనంతరం మణుగూరు ప్రకాశ్ ఖని (పీకే ఓసీ) ఓపెన్కాస్ట్ బొగ్గు గనిని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి గనిలో జరుగుతున్న తవ్వకాల ప్రక్రియ, బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, యంత్రాల పనితీరు, భద్రతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 1976లో ప్రారంభమైన ఈ గని చరిత్ర, ఇప్పటివరకు జరిగిన బొగ్గు ఉత్పత్తి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న బొగ్గు నిల్వలు, గని జీవితకాలం తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గనిలోకి వెళ్లిన ఉప ముఖ్యమంత్రి బొగ్గును స్వయంగా చేతిలోకి తీసుకుని దాని నాణ్యతను పరిశీలించారు. రాష్ట్ర విద్యుత్ రంగానికి సింగరేణి వెన్నెముకలాంటి సంస్థ అని పేర్కొంటూ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బొగ్గు నిల్వల పెంపు, ఉత్పత్తి విస్తరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాబోయే రోజుల్లో కొత్త బొగ్గు గనుల కేటాయింపునకు సంబంధించి నిర్వహించే వేలం ప్రక్రియలో సింగరేణి సంస్థ చురుగ్గా పాల్గొని కొత్త బొగ్గు బ్లాకులను సొంతం చేసుకునేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. పోటీ ప్రపంచంలో సింగరేణి తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటూ దేశంలోనే అగ్రగామి బొగ్గు సంస్థగా



మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, తాడిచెర్ల బొగ్గు బ్లాక్ సింగరేణికి కేటాయించడంతో సంస్థ వ్యాప్తంగా అధికారులు, ఉద్యోగులు, కార్మికుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయని ఉప ముఖ్యమంత్రికి వివరించారు. అదేవిధంగా, సంస్థ భవిష్యత్ ఉత్పత్తి అవసరాలు, దీర్ఘకాలిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్ను కూడా సింగరేణికే కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సింగరేణి ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యుత్ రంగ అవసరాలను తీర్చడంలో, పారిశ్రామికాభివృద్ధికి ఊతమివ్వడంలో, వేలాది మంది కార్మికుల జీవనోపాధికి భరోసా కల్పించడంలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధి, విస్తరణ, కొత్త బొగ్గు బ్లాకుల సాధన, ఉద్యోగుల సంక్షేమం, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు వంటి అన్ని అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. సింగరేణి భవిష్యత్ ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం చేపడుతుందని అధికారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి, టీఎన్జెన్కో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాక్రోచ్ ఆందోళనలకు బీఆర్ఎస్ సంఘీభావం...

మొదటిపేజీ తరువాయి

యువతపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కేటీఆర్ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులు, యువత పోరాటానికి బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. 25 రోజులుగా ఢీల్లీలో పార్టీలకు అతీతంగా పోరాడుతోందన్నారు. యువతపై జరుగుతున్న దాడులను దారుణమని తీవ్రంగా ఖండించారు. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారని.. ఈ జనరేషన్ చావుకు, ఐటీ, ఈడీ సోదాలకు భయపడేది కాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల యువత ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. మేక్ ఇన్ ఇండియా అడిగితే లీక్ ఇన్ ఇండియా ఇచ్చారంటూ సెటైర్లు వేశారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడుగుతున్నారని, వారికి అండగా నిలబడతామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీపై కొట్లాడితే చోటాభాయ??కు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు అంటించారు. మోదీ అంటే రేవంత్కు ఎందుకంత భయమంటూ ప్రశ్నించారు. పాత కేసులు తోడుతారని సీఎం భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో



మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తే రేవంత్ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు. నీట్పేపర్ లీకైప ఆయన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నలు సంధించారు. విద్యార్థులను కొడుతుంటే సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. పేపర్ లీకక్కు తనకు సంబంధం ఏంటని, యూత్ కాంగ్రెస్ వాళ్లకు బుద్ధి ఉందా? అంటూ మండిపడ్డారు. వాళ్లు దేశంలో ఏం జరిగినా.. కేసీఆర్, కేటీఆర్ తప్పు అంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆరే గుర్తు వస్తున్నారని కేటీఆర్ చురకలు అంటించారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

# సిజెపి ఆందోళనలపై ఎలాంటి పిటిషన్లు లేవు

మొదటిపేజీ తరువాయి

పోలీసుల తీరుపై అత్యవసర పిటిషన్ దాఖలు కాగా.. విచారణకు సుప్రీంకోర్టు తిరస్కరించిందన్న వార్తలను సీజేఐ జస్టిస్ సూర్య కాంత్ కొట్టిపారేశారు. అవన్నీ తప్పుడు కథనాలని పేర్కొన్నారు. కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) ఆందోళనలపై అసలు పిటిషనే రాఖలు కాలేదని అన్నారు. గత రెండు రోజులుగా మీడియా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు. అత్యవసర పిటిషన్ను సీజేఐ విచారణకు స్వీకరించలేదని తప్పుడు వార్తలు ప్రసారం చేస్తోందన్నారు. శుక్రవారం కోర్టు విచారణ ప్రారంభమైన తర్వాత న్యాయవాదులు తమ కేసులను అత్యవసరంగా స్వీకరించాలని విజ్ఞప్తి చేసిన సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు సీజేపీ ఆందోళనలకు సంబంధించి ఒక్క పిటిషన్ కూడా దాఖలు కాలేదు. ఈ అంశంపై విచారణ చేపట్టాలని ఎవరో ఒక లాయర్ మాత్రం విజ్ఞప్తి చేశారు. ఓ అభ్యర్థనను పిటిషన్గా ఎలా స్వీకరిస్తాం అని సీజేఐ అన్నారు. జులై 20న సీజేపీ చేపట్టిన చలో పార్లమెంట్ ఉద్రిక్తంగా మారిన నేపథ్యంలో అత్యవసరంగా విచారణ చేపట్టాలని న్యాయవాది నరేంద్ర మిశ్రా బుధవారం సుప్రీం కోర్టును అభ్యర్థించారు. పోలీసు దాడులకు సంబంధించి తన వద్ద వీడియో ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఆందోళనకారుల్లో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారని, వారి కోసమైనా అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. అయితే, సుప్రీం కోర్టు అందుకు తిరస్కరించినట్లు వార్తలు వచ్చాయి. కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని, అలాగే పిటిషనర్ కూడా సమయం వృథా చేసుకోవద్దని సీజేఐ హితవు పలికినట్లు రాసుకొచ్చాయి. నిరసనకారులపై పోలీసు చర్యకు సంబంధించిన వీడియోల గురించి పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రస్తావించగా..' మాకు వీడియోలు చూసే సమయం లేదు' అని సీజేఐ అన్నట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. మరోవైపు, కోర్టు విచారణలకు సంబంధించిన ఆడియో, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంపై సుప్రీం కోర్టు నిషేధం విధించింది. ఒక వేళ పోస్టు చేయాలనుకుంటే సుప్రీం కోర్టు లేదా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్స్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆదేశించింది. కోర్టు కార్యకలాపాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం వల్ల దుర్వినియోగమవు తున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది వికాస్ సింగ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కూడా అంగీకరించారు. నియంత్రణ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై పూర్తి వివరణ ఇవ్వాలని కేంద్రానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ముందస్తు చర్యల్లో భాగంగా నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది.

# షాద్నగర్లో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం ప్రారంభం

**ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు**

**ఫీజుల బకాయి బిజెపి లాడాయి పోస్టర్ విడుదల**

**షాద్నగర్ 24:** పట్టణంలోని ఏపీ కాంప్లెక్స్లో భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం ప్రారంభమైంది. బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పతంగి రాజగోపాల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కార్యవర్గ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బీజేపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, శ్రీశైలం, కొప్పు బాషా, కేస్ రత్నం, శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్తో పాటు స్థానిక బీజేపీ నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి,



అందే బాబయ్య తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, జిల్లాలో పార్టీ కార్యకలాపాలపై నాయకులు చర్చించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఫీజుల బకాయి బిజెపి లాడాయి పోస్టర్ విడుదల చేశారు.

# రూ.52.90 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**కరీంనగర్ 24:** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 12వ డివిజన్ రాంచంద్రాపూర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. మున్సిపల్ సాధారణ నిధులు రూ. 52.90 లక్షలతో చేపట్టనున్న ఈ సి.సి. రోడ్డు పనులకు నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ -వేణు, స్థానిక ప్రజలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇల్లూ బడే కావాలి

**మొదటిపేజీ తరువాయి...**

"ఇంగ్లీష్ మీడియం, ఐబీ సిలబస్, ట్యాబ్లు, డిజిటల్ క్లాస్రూమ్లు, స్కిల్ కోర్సులతో ప్రభుత్వ బడులను ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా తయారు చేస్తున్నాం. తల్లిదండ్రులు, టీచర్లు, ప్రభుత్వం కలిస్తే ఏపీని విద్యలో నంబర్-1గా నిలుపుతాం" అని ప్రకటించారు. పసుపుమయమైన రంపచోడవరం
సీఎం, మంత్రి రాకతో రంపచోడవరం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆధ్వర్యంలో, మాజీ ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో అభిమానులు రాకతో జై చంద్రబాబు, జై లోకేష్" నినాదాలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. సభకు విచ్చేసిన అతిరథ మహారథులకు, లక్షలాది మంది ప్రజలకు ఎమ్మెల్యే శిరీష దేవి




పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ చారిత్రాత్మక సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు

# వొడితల రాజేశ్వర్ రావు వర్ధంతి

**ఆయన సేవలు భావి తరానికి మార్గదర్శకం**

**హుజురాబాద్, 24:** రాజ్యసభ సభ్యుడిగా, రాజకీయాల్లో ప్రభుత్వం క్లిష్ట సమయంలో ఉన్నప్పుడు ఆనాటి భారత ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కు చేదోడువాదోడుగా ప్రభుత్వాన్ని నిలబెట్టడంలో కీలక కృషి చేసిన మహానుభావుడు వొడితల రాజేశ్వర్ రావు అని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ప్రణవ్. ఈ సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హుజూరాబాద్ పార్టీ కార్యాలయంలో ఇంచార్జి ప్రణవ్, సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి రాజేశ్వర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష ఉండకూడదని విద్యాసంస్థలను నెలకొల్పి వారికి ఉచిత విద్యను అందించారని, ఈ ప్రాంత బిడ్డగా నియోజకవర్గానికి సంబంధించి అనేక అభివృద్ధి పనులు రాజ్యసభ సభ్యుడిగా చేశారని, ఇప్పటికీ వారి అభివృద్ధి ఆనవాళ్లు ఇంకా ఉ



న్నాయని అన్నారు. వారు చూపిన బాటలో ప్రజలకు మరింత సేవ చేస్తానని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్మన్ అంజలి, కౌన్సిలర్లు, దేవాలయాల చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్లు, డైరెక్టర్లు, అన్ని మండలాల, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్, బీసీ ఎస్సీ, యువజన, సేవాదళ్, అనుబంధ సంఘాలు, సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్, మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28మంది బలి

మొదటిపేజీ తరువాయి

రేవంత్ ఢిల్లీకి వెళ్తే ఏంటి? వెళ్లకపోతే ఏంటి?.. కొడంగల్ లో నిరసన చేశారు' అని అన్నారు. విద్యార్థుల ఉద్యమంపై కేసీఆర్ ఇప్పటిదాకా ఒక్క స్టేట్మెంట్ ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ ఎత్తేసిన ధర్నా చౌక్లో కేటీఆర్ ధర్నా చేశారని.. ధర్నా చేసే హక్కు ఆయనకు ఎక్కడిదని ప్రశ్నించారు. కేటీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాక ధర్నా చేస్తే బాగుంటుందని మహేష్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ అకౌంట్ నుంచి రూ.2 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 27 మంది విద్యార్థుల మరణానికి కారణం గ్లోబరీనా సంస్థ అని ఆరోపించారు. 2011లో జరిగిన గ్లోబరీనా అంశంలో నివేదిక ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. 'గ్లోబరీనాపై విచారణకు కేటీఆర్ ఫిర్యాదు చేయాలి. మాకు మేముగా విచారణ చేస్తే కక్ష సాధింప అంటారు' అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీక్లు అందరికీ తెలుసని అన్నారు. ఇసుక వ్యాపారంతో ఎంతోమంది వావులకు కారణం కేటీఆర్ అని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని.. రెండూ ఒకటే అనడానికి బలమైన కారణాలు ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఫోన్లు చూడం..

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే..
ఆలేరు హైస్కూల్ ఆకస్మిక సందర్శన..ప్రహరీ గోడ పనులు పరిశీలన..
మొక్కలు నాటిన మురళి నాయక్

**నెల్లికుదురు,24:**

వార్షిక పరీక్షలు అయ్యేంతవరకు సెల్ ఫోన్లు చూడం బాగా చదువుకుంటామని నెల్లికుదురు మండలం ఆలేరు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులచే ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మెల్యే శుక్రవారం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులకు వెళ్లి బాలబాలికలతో ముచ్చటిస్తూ విద్య నైపుణ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఏకాగ్రత కు భంగం కలిగి చదువుపై ఆసక్తి తగ్గుతుందని చెప్పారు. ఈ మేరకు ప్రతిజ్ఞ చేయించారు. వంటశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనం తయారీ ని పరిశీలించారు. మెనూ ప్రకారం వంటలను నాణ్యతతో



తయారు చేసి వేడి వేడి ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించాలని వంట ఏజెన్సీలకు సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న పాఠశాల ప్రహరీ గోడ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలకు లోటు రానీయవద్దని సూచించారు. పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. వంటశాలను సందర్శించి మధ్యాహ్న భోజన తయారీ ని పరిశీలించారు. మెనూ ప్రకారం వంటలను నాణ్యతతో తయారు చేసి వేడి వేడి ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించాలని వంట ఏజెన్సీలకు సూచించారు

R. HINDUSTAN రిపబ్లిక్ హిందుస్థాన్ తెలుగు దినపత్రిక

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు త్వరగా అందించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు




**మంచిర్యాల ప్రతినిధిజూలై 24:** ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ శాఖల అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ, పంటల సాగు, సీజనల్ పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో పనిచేస్తున్న పాఠశాలలు గురుకులాలలో 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్య అభ్యసించే విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 25వ తేదీలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల కొలతలు, మాస్టర్ టైలర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలకు దుస్తులు కుట్టేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు వైపు అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని, కందులు, పెసర్లు, కూరగాయల పంటలు సాగును రైతులకు సూచించాలని తెలిపారు. సిజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతంపై రైతులకు అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు సాగు చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన అధికారి అనిత, ముఖ్య ప్రణాళిక అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతులకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ

## త్వరలో మరమ్మతు పనుల ప్రారంభం

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హనుమాండ్ల జగదీష్



**తిర్యాణి 24:** తిర్యాణి మండల ప్రజల రవాణా సమస్యల పరిష్కారానికి అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హనుమాండ్ల జగదీష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి సంబంధిత జీఎంను కలిసి మండలంలోని దెబ్బతిన్న రహదారుల నిర్మాణం, మరమ్మతులపై వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. శ్రీ ఇంక్లైన్--2 నుంచి తిర్యాణి, ఆస్నూర్ నుండి మంగి, రొంపల్లి నుండి గుండాల, పంగిడి మాదర నుండి జాముల్ధర రహదారులను నిర్మించాలని ఎమ్మెల్యే కోరినట్లు చెప్పారు. దీనిపై జీఎం వెంటనే ఉన్నతాధికారులతో చర్చించి, తాత్కాలికంగా రెడీమిక్స్‌తో గుంతలను పూడ్చే పనులు చేపట్టాలని ఆదేశించినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు అధికారులు సానుకూలంగా స్పందించారని, రెండు రోజుల్లో రహదారుల మరమ్మతు పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. మండల అభివృద్ధికి ఎమ్మెల్యే కోవలక్ష్మి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ముత్యం రాజయ్య, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం జె పి గురుకులం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## విద్యార్థులతో ముచ్చట.. అభ్యసన సామర్థ్యాల పరిశీలన

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశం

## వనమహోత్సవంలో మొక్కలు నాటిన కె. హరిత



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 24:** జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హరిత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, వసతి సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ ప్రతిభ కనబర్చేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం వంటశాల, భోజనశాలను పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందుతున్నదా లేదా అని ఆరా తీశారు. వంటశాలలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థుల ఆరోగ్య విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ, నాటిన ప్రతి మొక్కను దత్తత తీసుకుని పెరిగే వరకు సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులను త్వరితగతిన మెరుగుపర్చాలని, విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడు కేటీఆర్

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హనుమాండ్ల జగదీశ్

## తిర్యాణిలో ఘనంగా జన్మదిన వేడుకలు.. సేవా కార్యక్రమాలు



**తిర్యాణి 24:** తెలంగాణ ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లిన నాయకుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని బీఆర్ఎస్ తిర్యాణి మండల అధ్యక్షుడు హనుమాండ్ల జగదీశ్ అన్నారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం తిర్యాణి మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు సేవా కార్యక్రమాలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు పంపిణీ చేయడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు అందజేశారు. అనంతరం హనుమాండ్ల జగదీశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేటీఆర్ పాత్ర విశిష్టమైందన్నారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పన, పారిశ్రామిక ప్రగతి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆయన చూపిన దూరదృష్టి రాష్ట్రానికి ఎంతో మేలు చేసిందని పేర్కొన్నారు. కేటీఆర్ జన్మదినాన్ని కేక్ కట్ చేసి వేడుకలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం బీఆర్ఎస్ సంస్కృతికి నిదర్శనమన్నారు. ప్రజలతో మమేకమై సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**వాంకిడి 24:** గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పోషకాహారం, సురక్షిత వాతావరణం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి (డీటీవో) జాదవ్ అంబాజీ అన్నారు. శుక్రవారం వాంకిడి, భంబారా గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల హాజరు, తరగతి గదుల్లో బోధన, వసతి గృహాలు, భోజనశాల, వంటశాల, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత, మరుగుదొడ్లు, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు, భోజనం నాణ్యత, వసతి సౌకర్యాలు, సమస్యలపై ఆరా తీశామని తెలిపారు. పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం, ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో అందేలా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం భంబారా ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బెడ్‌షీట్లు, తువ్వాళ్లు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది డీటీవో జాదవ్ అంబాజీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ పూర్కా ఉద్ధవ్, ప్రధానోపాధ్యాయులు మాడుగుల నారాయణమూర్తి, డి. లక్ష్మీప్రసన్న, వార్డెన్ మంగవతి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధిజూలై 24:** సూక్ష్మ ఆహార తయారీ రంగంలో స్వయం ఉపాధిని ప్రోత్సహించడం, గ్రామీణ మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువ పారిశ్రామికవేత్తలను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార తయారీ సంస్థల ఫార్మలైజేషన్ పథకం కింద పెండింగ్‌లో ఉన్న బ్యాంకు దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పిఎంఎఫ్ఎంఈ సింగిల్ విండో డ్రైవ్ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధి అవకాశాలను విస్తృతంగా పెంపొందించడంలో పిఎంఎఫ్ఎంఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులకు విలువను జోడించి, నాణ్యమైన ఆహార ఉత్పత్తులుగా మార్కెట్ లోకి తీసుకురావడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం సిద్ధం చేసిన ప్రతి పిఎంఎఫ్ఎంఈ దరఖాస్తుకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను సంబంధిత బ్యాంకులకు పూర్తి స్థాయిలో సమర్పించి, ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా పరిశీలన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకు మేనేజర్లు ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతతో పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, రుణాలు సకాలంలో మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పథకం క్రింద అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రుణాలు అందించి, యూనిట్ల స్థాపన ప్రక్రియను వేగవంతం చేయాలని, బ్యాంకులు, సెర్ప్, పరిశ్రమల శాఖ, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని, లబ్ధిదారులకు ఎదురయ్యే ప్రతి సమస్యను సింగిల్ విండో విధానంలో పరిష్కరించి, పథకం అమలులో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో ఆహార ప్రాసెసింగ్ రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, స్థానికంగా లభించే వ్యవసాయ ఉత్పత్తులను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం, గ్రామీణ యువతకు ఉపాధి, మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి అర్హుడైన లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని తెలిపారు. అనంతరం బ్యాంకుల వారీగా జిల్లా స్థాయిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి డి. అంజయ్య, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారులు, వివిధ బ్యాంకుల జిల్లా సమన్వయ అధికారులు, శాఖల మేనేజర్లు, సెర్ప్ ఎ పి ఎం లు, సి సి లు, మెప్మా సిబ్బంది, పిఎంఎఫ్ఎంఈ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఎంఆర్ఓ కార్యాలయ

# భవనానికి స్థల పరిశీలన



**లింగాపూర్ 24:** మండల కేంద్రానికి ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఎంఆర్ఓ కార్యాలయ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని జిల్లా హౌసింగ్ పీడీ ప్రకాశ్‌రావు శుక్రవారం పరిశీలించారు. భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, నిర్మాణానికి అవసరమైన అంశాలపై సమీక్ష నిర్వహించారు. స్థల పరిశీలన అనంతరం భవన నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ వేణుగోపాల్, ఎంఆర్ఓ నాగరాజు, ఎంపీడీఓ రామచందర్, గ్రామ సర్పంచ్ జాదవ్ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు లోకేందర్, మాజీ జెడ్పీటీసీ లక్యా నాయక్, ఎంపీటీసీ బలిరామ్, మండల నాయకులు రమేష్, ఆర్ఐ ప్రదీప్, హౌసింగ్ ఏఈ శేషికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లో విద్యాసంస్థలు, కళాశాలల బంద్



**అదిలాబాద్24:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ విద్యను బలహీనపరిచే నిర్ణయాలు, విద్యార్థులపై పెరుగుతున్న ఆర్థిక భారం, విద్యా రంగంలో ప్రైవేటీకరణను నిరసిస్తూ విద్యాసంస్థలు, కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిడిఎస్యు పిడిఎస్ యు) అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, జిల్లా కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధానాలను తీవ్రంగా ఖండించారు. నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పరీక్షల నిర్వహణలో పారదర్శకతను తీసుకురావాలని, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ంమోఈ నాయకుడు కేశవ్, ఎఐఎస్ఎఫ్,నాయకుడు కపిల్, ఎఐఎస్ఎఫ్, నాయకుడు ఇసాక్, (బిఆర్ఎస్వి) నాయకుడు శివకుమార్,ఎఐవైఎఫ్, నాయకుడు భాస్కర్ తదితరులు పాల్గొని బంద్‌కు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. విద్యార్థులు, యువత, ఉపాధ్యాయులు, ప్రజాస్వామ్యవాదులు అందరూ ఈ బంద్‌కు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# కెటిఆర్ పుట్టినరోజు వేడుకలు



**ఉట్నూర్ జూలై24:** బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రి కె టి ఆర్రి పుట్టినరోజు సందర్భంగా బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ ఆధ్వర్యంలో ఉట్నూర్ మండలంలోని వికాసం పాఠశాలో మాజీ ఎంపీపీ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంద్ర జైవంత్ రావు బి ఆర్ ఎస్ బి ఆర్ ఎస్ వి నాయకులతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధరణి రాజేష్ మాట్లాడుతూ.. ప్రజా సేవకు నిర్వచనం, నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు రూపం,ప్రజల నాయకులు కేటీఆర్ గారని తెలిపారు.వారు ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యలతో సుఖ సంతోషాలతో బాగుండాలని ప్రజా సేవలో మరింత ముందు ఉండి ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆజ్మీరా జయ చంద్ర దూట మహేందర్ సిడం సోనే రావు కమేరి రాజు సాజిద్ రాథోడ్ అన్వేష్ జాదవ్ గిరి నాయక్ గౌవాస్కర్ మహేష్ పొన్నం సాయి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ బోధనతో విద్యార్థులకు మెరుగైన భవిష్యత

**మహాగం సర్పంచ్ జనేరావు..మహాగం ఆశ్రమ బాలికల పాఠశాలలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ప్రారంభం**



**,సిర్పూర్(యూ) 24:** విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలు పెంపొందించి, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించేందుకు స్మార్ట్ బోధన ఎంతో దోహదపడుతుందని మహాగం గ్రామ సర్పంచ్ జనేరావు అన్నారు. సిర్పూర్(యూ) మండలం మహాగం ఆశ్రమ బాలికల పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (స్మార్ట్ బ్లాక్‌బోర్డు)ను శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు రాంబాయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులను డిజిటల్ విద్యకు సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్మార్ట్ బోధన ద్వారా పాఠాలు సులభంగా అర్థమవడంతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సర్పంచ్, భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పోసుబాయి, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**సిర్పూర్(యు),జూలై 24:** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఒకరికి ఒకరు సీట్లు తింటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు రానున్న రోజుల్లో మన్న బిఆర్ఎస్ ప్రభుత్వం వచుడు కాయమని కేటీఆర్ లాంటి డైనమిక్ లీడర్స్ మా తెలంగాణ రాష్ట్రానికి ఎంతో అవసరం అని గుర్తు చేస్తూ కేటీఆర్ జన్మదిన సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొడసం ధర్మ రావు, స్థానిక సర్పంచ్ ఆత్రం ఓం ప్రకాష్ ,మాజీ సర్పంచ్లు ఆర్క నాగోరావు, పెందోర్ అర్జున్, బిఆర్ఎస్ మండల నాయకులు గేడం యశ్వంత్, మాడవి మానుకు, మెస్రం నరేష్, పవర్ గజానంద్, సోయం రాజు, ఆత్రం విగ్నేష్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



**మంచిర్యాల ప్రతినిధిజూలై 24:** జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో తహసీల్దార్, గ్రామ సర్పంచ్‌తో కలిసి రీ సర్వే కార్యక్రమ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించాలని తెలిపారు. రైతులు పూర్తి స్థాయిలో సహకరించాలని, తద్వారా రీ సర్వే ప్రక్రియను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సాదాబైనామా, భూ భారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. భూ సమస్యల పరిష్కారం లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన భూభారతిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డులతో సరిచూసి నిబంధనల ప్రకారం వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేసి ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వివరాల నమోదులో ఎలాంటి అలసత్వం లేకుండా జాగ్రత్త వహించాలని, భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. అనంతరం కోటపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో సాదాబైనామా, భూ భారతి దరఖాస్తుల పురోగతిని సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పనులను వేగవంతం చేసి లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో ఆయా మండలాల తహసిల్దార్లు, సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 25లోగా రెండు జతల యూనిఫాంల పంపిణీ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**




**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 24:** ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ఆగస్టు 25లోగా రెండు జతల ఏకరూప దుస్తులు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, యూనిఫాంల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈనెలాఖరులోపు ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా చర్యలు తీసుకోవాలని, ఇంకా సరఫరా కాని దుస్తులపై ప్రతిరోజూ రాష్ట్రస్థాయి అధికారులతో సమన్వయం కొనసాగించాలని ఆదేశించారు. విద్యార్థుల కొలతల సేకరణ, దుస్తుల కుట్టింపు, పంపిణీ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలకు సూచించారు.

అనంతరం వర్షాకాల పంటలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ఎల్-నినో ప్రభావం దృష్ట్యా వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కందులు, పెసర్లు, కూరగాయల సాగును ప్రోత్సహించేలా చర్యలుచేపట్టాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున వైద్య, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో పనిచేసి నివారణ చర్యలను ముమ్మరం చేయాలని కలెక్టర్ హరిత పేర్కొన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, జిల్లా విద్యాధికారి సచ్చిదానంద చారి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం

**ప్రధానోపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలి: అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**





**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 24:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రధానోపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచాలని సూచించారు. తరగతి గది బోధనలో వినూత్న విధానాలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా బోధన, డిజిటల్ లిటరసీ అభివృద్ధి, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ విద్యా వేదికలను సమర్థంగా వినియోగించాలని తెలిపారు. పాఠశాల పరిశుభ్రత, తల్లిదండ్రుల భాగస్వామ్యం, గ్రంథాలయాల వినియోగం, విద్యార్థుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ విద్యా నాణ్యతను పెంపొందించడంలో కీలకమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాల పెంపు లక్ష్యంగా చేపడుతున్న శిక్షణ కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయని అన్నారు. మూడు రోజుల శిక్షణలో విద్యా నాయకత్వం, పాఠశాల నిర్వహణ, అభ్యాస ఫలితాల విశ్లేషణ, సమగ్ర విద్యా ప్రణాళిక రూపకల్పన, బోధన--అభ్యాస ప్రక్రియ బలోపేతం వంటి అంశాలపై ప్రధానోపాధ్యాయులకు సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, క్వాలిటీ కో-ఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ అబ్దుల్ లతీఫ్, కమ్యూనిటీ మొబిలైజింగ్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్లు హనుమంతు, ప్రబోధ్ నటరాజ్, అమరేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, కస్తూర్బా గాంధీ విద్యాలయాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# తక్కువ భూమిలో అధిక దిగుబడే లక్ష్యం

**సేంద్రియ సాగు, ఉద్యాన పంటలపై రైతులకు శిక్షణ**





**సిర్పూర్(యు),కెరమెరి జూలై 24:** కేరమెరి మండలంలోని ఆపిల్ తోటలో శుక్రవారం ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జైనూర్ మండలం రాసిమెట్ట, భూసిమెట్ట గ్రామాల రైతులకు సేంద్రియ వ్యవసాయం, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉత్తమ రైతు కె. బాలాజీ రైతులకు శిక్షణ అందిస్తూ, సాంప్రదాయ పంటలతో పాటు ఉద్యాన పంటలు, చిరుధాన్యాలను సమీకృత విధానంలో సాగు చేయడం ద్వారా తక్కువ భూమిలోనే అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ సాగును ప్రోత్సహించాలని సూచించారు. జీవామృతం, ఘనజీవామృతం, పంచగవ్య, అగ్నిహస్త్రం, వర్మీకంపోస్ట్ తయారీ విధానాలను రైతులకు ప్రత్యక్షంగా వివరించి, వాటి వినియోగంతో నేల సారాన్ని పెంచడంతో పాటు సాగు ఖర్చులు తగ్గించి అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఏకలవ్య ఫౌండేషన్ మేనేజర్ ఆర్. గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎం. వనజ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. రైతులు రాంచందర్ అత్రం, మాణిక్షా నైతం, బాదిరావు తదితరులు పాల్గొని సేంద్రియ సాగు పద్ధతులపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.